## ★ రాగధార ★

రాగాల శోషతో
భావాల భాషతో
నిన్ను పల్కరించా లనుకొంటున్నా!

తెరచాటు వయసులా
తెరచాప తొందరలా
నిన్ను చేరుకోవా లనుకొంటున్నా!

ఆ కాలి ముష్యనై
ఈగాలి రువ్వునై
నిన్నుతికించా లను కొంటున్నా!

నా అడుగులో తడబాటు లా
ఆమనిలో ఆవేదన లా
కారుమబ్బులు క్రమ్ముకొస్తున్నాయి.

కాలశాపం తరుముకొస్తూ వుంది!
నిన్ను ఆజ్ఞాపించె రప్పించుకొనేందుకు
నవాబునైనా కాలేక పోయానే!

కేవలం నేను గరీబును
గులాబీని నువ్వయితే
నిన్ను పరిరక్షించుకొనే
తియ్యటి ముళ్ళను నేను.

ఈ గాలిలలో...దూళిలలో...
ఈ నీతిలో...జాతిలో
మన తాలూకు సృష్టి
క్రమంతప్పక జరుగుతూనే వుంటుంది.

కలంలో...హలంలో
కన్నీటి...జలంలో...
మనహృదయాలు పరితప్తమవుతూనే
వుంటాయి.

మనం చిరంజీవులం...
రాగ ధారలం...!

—రాధేయ.

# నిరుద్యోగులా-నిరాశలా

♦ రచన : యర్రంశెట్టి. లక్ష్మీగురుమూర్తి ♦

సంధ్యాసమయం ఆకాశం మేఘావృతమై ప్రకృతికి క్రొత్త శోభా చేకూర్చ సాగింది. పశ్చిమానగల అంబరం పలువిధాలైన వర్ణాలను వర్ణనా తీతంగా పులుముకుని చిత్రకారుని కుంచెనుండి వెలువడిన ప్రకృతితైల చిత్రాన్ని స్ఫురణకు రాకుండా మరపింప జేస్తోంది. అటు నిటు వైపుల కొండల మధ్యనగల ఖాళీస్థలాన్నాక్రమించి ఎన్నటికి తన ఓటమిని అంగీకరించ నెడి ధీమాతో ప్రవహించెడి కృష్ణివేణి పరవళ్ళ ప్రవాహంలో పులకింతల్ని అతి వేగంగా దొర్లిస్తున్నాయ్. చల్లని పిల్ల వాయువులతో వాతావరణం రమణీయంగా ఉందారోజు.

ఇంతటి సౌందర్యంతో ఒప్పారు సాయాసమయాన నేను, నా మిత్రుడు సత్యమూర్తి ఇద్దరంకలసి తే నీటిని సేవించి ఉబుసుపోక, ఉండలేక అలా విజయవాడ నగరకేంద్ర మధ్యమున నున్న గోవర్ధనగిరియా అనిపించిన సర్వకళాశోభిత మైన, చారిత్రాత్మకమైన "గాంధీహిల్"కి పయనమయ్యాం. ఎలాగైతేనేం గాంధీజీ పర్వతా ఉపరిభాగాన్ని చేరుకున్నాము. నిజంగా గాంధీహిల్ లో పూజ్య బాపూ జీవుడై ఉన్నడా! అనిపించిందాక్షణం. ఎలాగైతేనేం సత్యమూర్తి, నేను బాతాఖానీ కాలక్షేపంలో దిగాం. ప్రొద్దుట నించి జరిగిన సంగతుల్ని ఒక్కొక్కటినే నెమరువేసు కుంటున్నాం.

♦ ♦ ♦

ప్రొద్దుట ఏడు గంటల సమయం. సత్యమూర్తి లేచి కాలకృత్యాలు తీర్చుకునే సరికి ఎనిమిది గంటలయింది. ఇంకానయం అసలు డైలీ అతను మేల్కొనేది ఫిక్స్డ్ గా తొమ్మిది గంటలకు. ఏ దేవుడు కళ్ళు తెరిచాడో ఏడు

గంటలకే లేచి ఎనిమిది కల్లా కాలకృత్యాలు ముగించాడు.

"గిరీ! అలాగ వర్నర్ పేట కెళ్ళొద్దాం! వస్తావా!" అడిగాడు.

"ఏంపనీ? అంతటి రాచకార్యా లేమున్నాయ్!" వ్యంగంగా అన్నాను.

"ఆగవయ్యా బాబూ! అగు! నన్ను కాస్త చెప్పనివ్వు" అంటూ లోపలికెళ్ళి షర్టేసు కొచ్చి నన్ను సరించాడు.

"ఏం! మిత్రుమా! కాస్త ఉడుకులు, గొంతు తడుపు లేమైనా ఉన్నాయా! లేవా? నిలదీసాడు సత్యమూర్తి అతని మోహానికో సారి వింతగా చూసి, చిరునవ్వు చిందిస్తూ "అంతకంటేనా! నీ ఒడుపులు, నీ ముడుపులు చెల్లనిదే దారినడుస్తావా! వడ్డికాసుల వాడా!" అంటూనే హోటల్ కేసి దారితీసా. అతను నన్ననుసరించాడు.

ఏం లేదు. ఉదయం ఏనిమిది గంటల ప్రాంతం కాబట్టి ఉపహారమనే ఫలహారమును తీసికోటం పరిపాటియేగా అదికాస్త ముగించి హోటల్ నించి బయట పడ్డా మిద్దరం.

'ఆ! ఇహ ఎంతవరకు మన చైత్రయాత్ర" సిగరెట్టు పొగ వదులుతూ జవాబు రాబట్టాలని ఆత్రంగా అతని కేసిచూశాను.

ఆయన మాత్రం తాపీగానే "సూర్యారావ్ పేటలో" ప్రగతినికేతన్ వసతి విద్యాలయంలో మనక్వాలిఫికేషన్స్ ఈక్వల్ గా ఓ రెండు వేకెన్సీ లున్నట్టు నిన్న డైలీలో వాంటెడ్ కాలమ్స్‌లో చూసా. అంతే బయలుదేరుదామనుకుంటున్నా. అంతలోనే నువ్వొచావ్. అంతే గురూ! ఏం విసుగనుకోకుండా నాతో పాటు వస్తావనే వెయిట్ చేసాను. రమ్మని నారిక్వెస్టుకూడా. ప్లీజ్!... అంటూ పంచాక్షరీ దండకంలా గుక్కతిప్పుకోకుండా చక్కా చెప్పేసి ఏం? అన్నట్టు కొశ్చిన్ మార్కులా మొహం పెట్టాడు.

"అయితే పద ... తప్పుతుందా నాయనా" ... నాపాను భూతి. సత్యమూర్తి ఎటువేపో చూస్తున్నాడు.

"మూర్తీ! మళ్ళా ఆలశం దేనికి" అడిగాను.

"బస్సెక్కేసి అక్కడికి చెక్కేద్దాం" అన్నాడు

(8)

సత్యమూర్తి. ఇద్దరం పీర్ల పంజా సెంటర్‌లో బస్సుకోసం చూస్తున్నాం. వచ్చేపోయే జనాన్ని, వాహనాల్ని చూసి ఎంతకు బస్సు రాకపోయే సరికి చిరాకేసి, పరాకుగా "ఏం పాడు బస్సులో సమయానికొక్కటి తగలడదు." అంటూ నా మనస్సులో కోపాన్ని వెళ్ళగ్రక్కాను. నడినెత్తిని ఎండ చుర్రు మనిపిస్తుంటే బర్ మంటూ పెద్దరొద చేసికుంటూ కలికాలయముడిలా వచ్చి ఆగింది బస్సు. ఎక్కవలసిన బస్సు వచ్చే సరికి ప్రాణం లేసొచ్చినట్లయింది. వెంటనే ఇద్దరం ఎక్కేశాం.

"ఎక్కడికండీ" కండక్టర్ అడిగాడు.

"విజయా టాకీస్ సెంటర్" మాద్వయం జవాబు. రెండు టిక్కెట్లు చించి యిచ్చాడు. ఆఫళంగా జేబులో చెయ్యి పెట్టి చేతికిదొరికిన అర్ధరూపాయ నాణాన్ని తీసి కండక్టర్ చేతికిచ్చాను. కొన్ని చిల్లర నాణాలను నా చేతికిచ్చి మరలా ముందుకు సాగాడా కండక్టరు. అరగంటలోనే పూరినంతా త్రిప్పి దిగ వలసిన చోటుకు తెచ్చిందా బస్సు ఎలాగైతేనేం దిగి నడక సాగించాం.

దినకరుడు మాత్రం మాకేసి తీక్షణంగా చూస్తున్నాడు. నెత్తిన ఎండతో చుర్రు మనిపిస్తున్నాడు.

"ఏమండీ! "ప్రగతినికేతన్"కి ఎటు వెళ్లాలి?" అక్కడ కొంత మందిని వాకబుచేసాం. కిళ్ళీకొట్లో సిగరెట్లు తీసుకుంటున్న ఓయువకుడు మా వైపు చూడకుండానే "సరాసరి వెళ్ళండి" ఏదో తొందరగా వెళ్ళిపోయాడు. ఎలాగైతేనేం "ప్రగతినికేతన్" అడ్రసు పట్టుకుని స్కూలు వరకు చేరాం. టైం పదవ్వుస్తున్నది. స్కూల్ ముందో మాదిరిగా "ప్రగతినికేతన్, వసతి విద్యాలయం" అనే బోర్డు తగిలించ బడియున్నది. అక్కడ పిల్లలు కేరంతలు కొడుతూ కొంతమంది బయటికి వచ్చారు. సత్యమూర్తి, నేను ఓ కుర్రాణ్ణిపిల్చి "ఏం! బాబూ! ప్రిన్సిపాల్ గారి రూమెక్కడ?"... గేటు ప్రక్కనే ఉన్నగదిని చూపాడా కుర్రాడు. స్ప్రింగ్ డోర్ నెట్టుకుని లోపలికెళ్ళాం. లోపలకుర్చీలో కూర్చున్న వ్యక్తికి నమస్కృతుల నప్పగించిన పిదప మా పాఠం అప్పజెప్పాం.

"నేను పి. యు. సి. ఫెయిలయ్యానండీ. ఒక సబ్జెక్టు పోయింది. తమహాస్టల్లో ఉద్యోగా లున్నట్టు ప్రకటన

"చూచి వచ్చాను" చిన్న పిల్లాడు పాఠ మప్పగించినట్టు వనిగాడు సత్యమూర్తి. "ఆహా! అలాగా! అయితే ఆఫీసులో అప్లికేషన్ రాసియివ్వండి"!

"ఆఫీసెక్కడండీ! మా ప్రశ్న.

ప్రిన్సిపాల్‌గా రప్పుడే వచ్చి వెళ్ళిపోతున్న ఓ కుర్రాణ్ణి పిల్చి "సూర్యం! వీరికి ఆఫీసు చూపించు" అన్నారాజ్ఞాపించినట్టు. ఆకుర్రాడు చాలా వినయ విధేయతలు కలవానిలా అటెన్షన్‌లో నిల్చున్నాడు ప్రిన్సిపాల్ గారి ముందు. పిదప ఆఫీసుకు మాయిద్దరిని తీసికెళ్ళి "మే ఐ కమిన్ సర్" అన్నాడా కుర్రాడు. "యస్ కమిన్" లోపలివారి జవాబు. అక్కడి బాల బాలికలు, వారిక్రమ శిక్షణ చూసి ఆశ్చర్యపోయాం మేమిద్దరం. మేము చదువుకునే రోజుల్లో గోడలెక్కి, చెట్లెక్కి, నానా అల్లరితో ఆడుకున్న రోజులు, తాకకం తెలియని రోజులు గుర్తుకొస్తుంటే చిన్నతనమే నయమనిపించింది. గతాన్నెందుకు గుర్తు చేసుకోవడం. భవిష్యత్తు ఆలోచించాలి అనుకున్నాము. హాస్టల్‌లోని పిల్లల యూనిఫారాల్ని చూచి "మరో ప్రపంచం" లాగుందే అనుకున్నాం. ఎర్రని నిక్కరు, తెల్ల షర్టును ఇన్ చేసి చాలా చక్కగా ఉన్నారా పిల్లలు. ఐదు నుండి పదిహేను లోపు వయసుకల పిల్లలే ఉన్నారు. ఉత్తర, దక్షిణ దిశలుగా నున్న తరగతులను చూస్తూ మొత్తానికా కుర్రాడితో పడమటి వైపున్న ఆఫీసులోకి చొచ్చుకుపోయాం. ప్రగతినికేతన్ ఆఫీసులో తెల్ల పేపర్సు తీసేసుకుని ధరఖాస్తు ఎలారాయరా? అని సతమతమౌతున్నాం మే మిద్దరం. అంతలో నేనే కలుగజేసుకుని "సార్ శాస్త్ర మోడల్ చెప్తారా" అనడిగాను. అంతలోనే మా ప్రక్క కుర్చీలో కూర్చుని ఉన్నాయన మా ముందు కుర్చీలో కూర్చుని రాయమన్నట్టు సైగ చేసి మోడల్ చెప్పారు. అది కాస్తా పూర్తి కావించినాము.

"ఏమనుకోకపోతే దయచేసి ఈ హాస్టల్ కండిషన్సు చెబుతారా!" అంత వరకూ బిర్ర బిగుసుకూర్చున్న సత్యమూర్తి ఈసారి చొరవ చేసికుని అడిగాడు.

అతను మా యిద్దర్నీ (నిరుద్యోగుల్ని) ఓ సారి చూసి అక్కడి రూల్సు, రెగ్యులేషన్సు ఒక్కొక్కటే వివరించ సాగాడు. డ్యూటీలో ఏ మాత్రము ఏమరుపాటు సోమరి తనం ఉండకూడదట. అన్ని సౌకర్యాలు వాళ్ళే కలుగ చేస్తారట. ఇల్లరికం వెళ్ళిన అల్లుడల్లే అక్కడే ఉండిపోవాలిట.

పైకి నిబ్బరంగానే కన్పించాం. "జీతం ఎంతిస్తారు?"

"ఉద్యోగంలో చేరినాక జీతం సంగతి నిర్ణయిస్తారు". అని ఓ పెద్ద ఉపోద్ఘాతంలాంటి ఉపన్యాసమిచ్చి ఏం? అన్నట్టుగా చూసాడు.

అప్పటికే చాలా విషయాలు విసుక్కోకుండా మాకు చెప్పినందుకు ఆవ్యక్తిని (బహుశా ఆఫీసు క్లర్కేమో?) చాలా అభినందించుకున్నాం (మనస్సులో).

"సెలవు లుండవా?" ఈసారి నే నడిగా.

"పండగలకి, ప్రభుత్వ సెలవలకు తప్ప వేరే సమయాలలో ఉండవ్. మీకంత అత్యవసరమైతే (యింటి పనుల్లో) రెండు మూడ్రోజులు ఇస్తారు" అతను ఓపిగ్గా జవాబిచ్చాడు.





ఎల్లప్పుడూ...

# ఒలింపిక్

## బ్లూబర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుప్పూరు-638604.

ఆ ప్రక్కనే ఉన్న ట్రైనింగ్ టీచర్స్ ఇద్దరూ రూల్స్ రెగ్యులేషన్స్ తెల్సుకున్నారు మాతో పాటు అన్నిటిని. మా కడుపుల్లో ఎలికలు తిరగాడుతున్నాయ్.

అప్పటికి మేమెళ్ళి షుమారు ముప్పావు గంట కావస్తుంది. అంతవరకు అతనితో సంభాషించి నందుకు కాస్త అతనికి చిరాకు కనిపించినా ఏమనలేక పోతున్నాడు. ఏమంటాడేం? అప్పటికి అతని ముఖ కవళికలను చూస్తూంటే "ఏమిట్రా బాబూ! ఎక్కణ్ణుంచి దాపరించారో వీళ్ళిద్దరూ. ఎంతకూ బయటికి పోరు. కూర్చున్న కుర్చీనే అతుక్కు పోయినట్టున్నారు." అన్నట్టుందాతని మోహం. అతను ముప్పై సంవత్సరాల యువకుడు. బక్కపల్చగా ఉన్నాడు. ఈ మధ్యనే పెళ్ళయిందట. అంతకు ముందతను ఈ ప్రగతినికేతన్ లోనే రెండేళ్ళ పాటు అజ్ఞాత వాసాన్ని అనుభవించాట్ట. తల వెంట్రుకలు కాస్త నెరిసినయ్. ఇక వెళ్లొస్తారా అన్నట్టు మొదలెట్టాడాయన.

అది కాస్తా తెల్సుకుని "మళ్ళీ ఎప్పుడు రమ్మంటారో! చెబుతారా!" మళ్ళీ ఇద్దరం అడిగామాయన్ని.

"పదిహేను రోజుల తర్వాత కబురంపుతాము. అప్పుడు రండి". అప్పటికీ పోతారో! పోరోనన్న భయంతో. ఇక మేమిద్దరం రోడ్డెంట పడ్డాం. సిమ్మెంటు రోడ్డు కాస్తా మమ్మ దిమ్మెక్కించినా లెక్క చెయ్యక గృహోన్ముఖుల మయినాం. అందులోనూ మే మిద్దరం నిరుద్యోగులం. మా మొహ లెవరు చూస్తారు? అదే ఉద్యోగస్థులైతే చూసేవారేమో! కాముగా మరి.

"మన భారతదేశంలో నిరుద్యోగ సమస్య ఎప్పుడు తీరుతుందో మరి! జనబా చూస్తే చాలా రెట్టింపయి పోతుంది. లంచగొండి తనం ఎక్కడంటే అక్కడే ప్రబలంగా ప్రబలిపోయింది క్షామ దేవతలా. ఆమ్యామ్యాలు చాలావరకు తగ్గితే నిరుద్యోగులకు ఉద్యోగాలు చాలావరకు దొరకొచ్చు. ఈ నిరుద్యోగుల సంఖ్య ప్రతీ ఏడాది మృతుల సంఖ్యలో సగానికి సగం చేరుతుంది. ఉద్యోగమంటే బజార్లో దొరికితే కొనేదిగాదు. ప్రయత్నించాలి అంటారు. ఆమ్యామ్యాలు లేనిదే అవదంటారు అయ్యవార్లు ఎలా? మధ్య తరగతివాడు సంపాదిస్తే అలా సంపాదిస్తాడేమో కాని, రెక్కాడితే గాని డొక్కాడని మనలాంటి బీద ప్రజల మొరాలించే నాథుడేడి? ప్రతి ప్రభుత్వాఫీసుల్లోనూ. చిన్నతరహానుండి, పెద్దతరహా ఉద్యోగుల వరకు ఈ లంచగొండి తనం ఓ ఆచారంలా ఏర్పడి, వాళ్ళ మనస్సుల్లో వంశ పారంపర్య హక్కులా ముద్రించబడి ఉందేమో అన్న అనుమానం గోచరిస్తూ ఉంటది. కాకపోతే ఏమిటి? హైస్కూలు, కాలేజీ చదువులు కాస్తా పూర్తిచేసి డిగ్రీలు, పట్టాలు పట్టుకు ఊళ్ళ మీద పడితే వాటిని చూసే నాథుడే లేకపోయాడు. కుర్రాళ్ళు కాలేజివదిలితే ఉద్యోగాల్లకై ఓ వేటేమిటి! ఇహ వేటాడుతూనే ఉండాలి దొరికిందాక.

పూర్వ రోజులైతే అడవుల్లో వేటాడినా మృగాలైనా దొరికేవి. ఈ కలికాలంలో రాను రాను అడవులు కూడ మాయమై బీళ్ళేర్పడుతూ నిరుపయోగంగా అఘోరిస్తున్నాయ్. ఇహ ప్రభుత్వమా! పంచవర్ష ప్రణాళికలెన్ని సృష్టించినా నిరుద్యోగ సమస్యని పరిష్కరించలేక పోతున్నది నిరుద్యోగ సమస్య నిరూపు మాపడానికి ఎంత ప్రయత్నించినా నివారణవడం లేదు. దీనికంతటికి జవాభా పెరుగుదల్లే ముఖ్యకారణం. జనాభా ఎక్కువ, తిండి తక్కువ. ఇటువంటి క్లిష్ట సమయాల్లో దేశాన్ని సుభిక్షం చేసుకోవాలంటే కుటుంబ నియంత్రణకు మించింది వేరొకటి లేదు. ఇంకా ఏవేవో తలంపులు "ఖ్యా" సిస్టమ్‌లో వచ్చేస్తున్నాయ్. అలాగే దీర్ఘాలోచనలో పడ్డా పచ్చిక మీద కూర్చుని. అప్పటికే పచార్లుచేసి (అక్కడ ఉండలేక) వచ్చిన సత్యమూర్తి గిరి! చాలా టైమయింది ఇప్పటికే! పోదామా! అన్నాడు నా భుజం తడుతూ.

నేనప్పుడే ఆలోచన తరంగాల నుండి తేరుకుని యీ లోకంలో కొచ్చిపడ్డా సత్యమూర్తి పిలుపుతో.

ఆకాశం చీటిరంగు నుపులుముకుని భయంకర స్వరూపంతో ప్రపంచాన్ని ఇప్పటికో! కాస్సేపటికో! కుంభ వృష్టి కురిపిస్తానన్నట్టుంది. ఉరుములురుముతూ పెద్ద ధ్వని చేస్తూ ఏదో ఒక మూలన పెద్దకాంతి క్షణకాలం మెరిసి మాయమవుతోంది. పవనుడు మమ్మల్ని చల్లని గాలిలో వణకింప జేస్తున్నాడు.

అప్పటికే రాత్రి ఎనిమిది గంటలు కావస్తోంది. "ఏం బాబుగోర్లూ! టైమయిపోయింది! క్రిందికి దిగుతారా" అన్న వాచ్‌మెన్ మాటలికి మారు మాటాడకుండా చక్కా క్రింది కొచ్చేశాం.